




# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 19 | జూన్ | 2026 | పేజీలు 9 | www.manamepaper.com


# లావాదేవీల కోసమేనా?

**సూపరిండెంట్ లేకుండానే బీరువా తాళం పలగొట్టిన వైనం**

- ఇంచార్జి ఎండిఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంపీ ఓ ఘనకార్యం
- ఆగమేఘాల మీద ఇద్దరు సహా సిబ్బందితో కలిసి బీరువా తెరవడం పై విమర్శలు
- ఆ అధికారి తీరుపై సర్వత్ర చర్చ గతంలోనూ ఇదే పరిస్థితి
- సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవడం ఆవశ్యం

9

ప్రజా సమస్యలను పరిష్కారం చూపే ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో మాత్రం ఎందుకనో కానీ.. తొందరపాటు చర్య లేక కావాలని చేస్తారా.. ఏమో తెలియదు గానీ కొన్ని సందర్భాల్లో కొందరు ఉద్యోగుల అనాలోచన తప్పక అడుగుతో.. విచిత్ర పరిస్థితి ఏర్పడుతుంది. ఇందులో భాగంగానే సూర్యాపేట జిల్లా పరిధిలోని మట్టంపల్లి మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారి తీరుపై మండల కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

*–సూర్యాపేట జూన్ 18 (మనం ప్రతినిధి)*



# ఆయిల్ ఫామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సాధించాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (మనం న్యూస్) : ఆయిల్ ఫామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు ఈ పంట వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జూమ్ మీటింగ్ ద్వారా ఉద్యాన శాఖకు సంబంధించిన పథకాలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27 గాను నిర్దేశించిన లక్ష్యాలను గురించి సమీక్షించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ పథకశీ ను పంటమార్పిడి లో భాగంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. కోతులు

- మిగతా 2లో..

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే మందుల సామేలు**

**రైతులకు కందులు, పెసర్ల బ్యాగులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



తుంగతుర్తి: జూన్ 18 ,( మనం న్యూస్) : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీచీూ్రా పథకం కింద రైతులకు ఉచితంగా కందులు మరియు పెసర్ల బ్యాగులను పంపిణీ చేసి మాట్లాడారు. నకిలీ విత్తనాలుహను అరికట్టడంలో ఏఓలు కీలకంగా పని చేయాలన్నారు. నకిలి విత్తనాలు అమ్మినట్లు మండలాలలో తెలిస్తే ఏఓలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం వివిధ మండలాల ఏఓలతో మీ మండలాల్లో వరి, పెసర్లు, పత్తి, కందులు, వేరుశనగ పంటలు ఎన్ని ఎకరాల్లో పండించారో వివరణ అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధమవుతున్న రైతులకు యూరియా, డీఏపీ, విత్తనాలు అందుబాటులో

- మిగతా 2లో..



# చింతచిగురు @1000

మేళ్లచెరువు,జూన్ 18, మనం న్యూస్ : వర్షాకాలంలో చింత చెట్టుకు లేత లేతగా వచ్చే చింత చిగురు ధర ఆకాశానంటింది. గ్రామాలలో చాలామంది యువత యువకులు చింత చెట్ల వద్దకు వెళ్లి చింతచిగురు తెచ్చుకొని వండుకుంటారు. పల్లెల్లో తేలిగ్గా దొరికె చింతచిగురు ధర కేజీ 1000 అయింది.దీంతో చింతచిగురుపై ఉన్న మమకారం చంపుకోలేక పట్టణాలలో చాలామంది కొని తెచ్చుకుంటున్నారు. ఈ ధర ఉంటే సామాన్యుడికి చింతచిగురు అందని ద్రాక్షల తయారవుతుంది.

# ఆయిల్ ఫామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సాధించాలి

మొదటి పేజీ తరువాయి

మరియు అడవి పందుల బెడద ఉండదు కనుక రైతులను ఆయిల్ పామ్ సాగు దిశగా అడుగులు వేయించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన తర్వాత నాలుగవ ఏడాది నుండి కాపు మొదలై 30 ఏళ్ల పాటు ప్రతి సంవత్సరం ఆదాయం పొందవచ్చునని ,రవాణా, మార్కెటింగ్ ప్రాసెసింగ్ సౌకర్యాలు కేటాయించిన కంపెనీ ద్వారా కల్పించడం జరుగుతుందని.ఒక ఎకరానికి సుమారు 10 నుండి 12 టన్నుల దిగుబడి వస్తుంది కనుక దీని ద్వారా సంవత్సరానికి ఒక ఎకరానికి సుమారు రూ. 1,20,000/- నుండి రూ. 1,50,000/- వరకు నికర ఆదాయం పొందవచ్చు కనుక రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిపుచ్చుకుని ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి కె. హేమలత, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి


ఉంచాలన్నారు. రైతులు చిరు ధాన్యాల పంటలను పండించాలన్నారు. పంట మార్పిడి విధానంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, పీఏసీఎస్ చైర్మన్లు గుడిపాటి సైదులు, నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, పాలెపు చంద్రశేఖర్, ఏడీఏ రమేష్ బాబు, సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఇంఛార్జ్ ఎంపీడీవో సందీప్, అధికారులు, వివిధ మండలాల ఏఓలు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 21న నీట్ ప్రవేశ పరీక్ష

## జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



నలగొండ జూన్ 18 (మనం ప్రతినిధి) : నీట్– 2026 అండర్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షను తిరిగి ఈనెల 21న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణకు గాను జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, పిఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ నల్గొండ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎల్లారెడ్డి గూడ నార్కెట్ పల్లి మండ లం, అలాగే నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ,సోషల్ సైన్స్ కళాశాల, సైన్స్ కళాశాల, మరియు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో మొత్తం 7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ఈనెల 21 న పైన పేర్కొన్న పరీక్ష కేంద్రాలలో 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ సిఆర్పిసి మరియు 2023 బిఎన్ఎస్ చట్టం-163వ సెక్షన్లు అమలు చేయాలని నల్గొండ నార్కెట్ పల్లి తహసిల్దార్లను ఆదేశించారు. అంతేకాక పరీక్ష నిర్వహించే 21వ తేదీ పరీక్షలు నిర్వహించే సమయమైన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు ఎలాంటి జిరాక్స్ కేంద్రాలు తెరిచి ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

# 24 లక్షల మొక్కలే లక్ష్యం

**వనమహోత్సవాన్ని ప్రారంభించిన డాక్టర్ జి. చిన్నారెడ్డి**

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**ఎకో పార్క్‌లో మొక్కలు నాటిన అధికారులు, విద్యార్థులు**



వనపర్తి, జూన్ 18 (మనం న్యూస్ ): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణంలోని ఎకో పార్క్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడు తూ హైదరాబాద్‌లోని గుర్రంగూడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన వనమహోత్సవ స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా మొక్కల నాటకం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో 16 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా, వనపర్తి జిల్లాకు 24 లక్షల మొక్కల లక్ష్యాన్ని కేటాయించినట్లు చెప్పారు.

**అటవీ విస్తీర్ణం పెరగాలి**

ప్రకృతి సమతుల్యతకు చెట్లు ఎంతో అవసరమని, మంచి వర్షాలు కురవాలంటే విస్తృతంగా మొక్కలు నాటాలని ఆయన అన్నారు. ప్రస్తుతం అటవీ విస్తీర్ణం సుమారు 24 శాతం మాత్రమే ఉందని, దానిని 33 శాతానికి పెంచేందుకు ప్రజలంతా బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. వాతావరణ మార్పులకు మొక్కలే పరిష్కారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించినట్లు తెలిపారు.



# శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నేరేడుచర్ల జూన్ 20 మనం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోగల రామాపురంలో స్మశాన వాటిక స్థలం, కనకదుర్గ అమ్మవారి దేవుని మన్యం భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని రామాపురం గ్రామస్తులు విలేకరులకు తెలిపారు. గురువారం రామాపురం గ్రామస్తులు తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్మశాన వాటిక స్థలం కనకదుర్గమ్మ గుడి చెందిన దేవుని మన్యం భూములు ఉన్నాయని. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు, అక్రమంగా చెట్లను తొలగించి, భూమిని చదును చేసి ఆక్రమించుకున్నారని,అట్టి స్థలంలో ఎస్.సి. కార్పోరేషన్ నిధుల నుండి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టి, అసంపూర్తిగా నిర్మించి, అట్టి నిధులను దుర్వినియోగం చేశారని, ఇప్పుడు అట్టి కమ్యూనిటీ హాల్ ని కూడా నాదే చెప్పుచున్నారని గ్రామస్తులు తెలిపారు. అక్రమంగా చదును చేసిన భూమిని నిలిపి వేసి దేవాలయం, స్మశాన వాటిక భూమిని ఆక్రమణ గురికాకుండా చర్యలు తీసుకోవాలని, స్మశాన వాటిక కనకదుర్గమ్మ దేవుని మన్యం భూమి సరిహద్దులు,నిర్ణయించి దురాక్రమనకు పాల్పడుతున్న వారి పై రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పోకబత్తిన శేఖర్,నేరేడుచర్ల న్యూస్.నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రామాపురంలో స్మశాన వాటిక స్థలం, కనకదుర్గ గుడి దేవుని మన్యం భూములు అక్రమణ జరుగుతున్నాయని గ్రామస్తులు తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్మశాన వాటిక స్థలం కనకదుర్గమ్మ గుడి చెందిన దేవుని మన్యం భూములు ఉన్నాయని. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు, అక్రమంగా చెట్లను తొలగించి, భూమిని చదును చేసి ఆక్రమించుకున్నారని,అట్టి స్థలంలో ఎస్.సి. కార్పోరేషన్ నిధుల నుండి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టి, అసంపూర్తిగా నిర్మించి, అట్టి నిధులను దుర్వినియోగం చేశారని, ఇప్పుడు అట్టి కమ్యూనిటీ హాల్ ని కూడా నాదే చెప్పుచున్నారని గ్రామస్తులు తెలిపారు. అక్రమంగా చదును చేసిన భూమిని నిలిపి వేసి దేవాలయం, స్మశాన వాటిక భూమిని ఆక్రమణ గురికాకుండా చర్యలు తీసుకోవాలని, స్మశాన వాటిక కనకదుర్గమ్మ దేవుని మన్యం భూమి సరిహద్దులు,నిర్ణయించి దురాక్రమనకు పాల్పడుతున్న వారి పై రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పోకబత్తిన శేఖర్, కొదమగుండ్ల నాగరాజు,మెండే జానయ్య, పాపయ్య, గంట సతీష్ తదితరులు ఉన్నారు.కొదమగుండ్ల నాగరాజు,మెండే జానయ్య, పాపయ్య, గంట సతీష్ తదితరులు ఉన్నారు.

# సర్ ను సమర్ధవంతంగా నిర్వహించాలి

## కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ

చిలుకూరు, జూలై 18 (మనం న్యూస్): గురువారం చిలుకూరు రైతు వేదికలో బీఎలీలకు సర్వే నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడారు. బీఎల్ఎలు శిక్షణలో నేర్చుకున్న విషయాలను పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు వచ్చేలా చూడాలని అన్నారు. అలాగే సర్వే గ్రామాల్లో ఓటర్లకు పూర్తి స్థాయి అవగాహన కూడ కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, మాస్టర్ ట్రైనర్ చందా శ్రీనివాస్, సూపరిండెంట్ పుష్పా, ఆర్ఐ లు మంత్రిప్రగడ సీతారామచంద్రరావు, శ్వేత, సూపరవైజర్లు, బీఎల్ ఓలు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

తిరుమలగిరి జూన్ 18 (మనం న్యూస్) : తిరుమలగిరి మండలశీ కోక్యా నాయక్ తండ గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు శిరీష ఉపేందర్ ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ ప్రారంభోత్సవాన్ని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు గురువారం ప్రారంభించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ప్రారంభోత్సవానికి మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్, కందుకూరి లక్ష్మయ్య, సర్పంచ్ లు మండల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ సభ్యులుగా రాజు

సూర్యాపేట టౌన్, జూన్ 18, మనం న్యూస్: సూర్యాపేట కు చెందిన గోపారపు రాజు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యులుగా నియామక మయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సంఘ కార్యాలయం లో నియామక పత్రం అందుకున్నారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, వాసవి సేవా కేంద్రం ప్రధాన కార్యదర్శి ఉప్పల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు పూర్వపు యధాస్థితి ఉండేలా నిర్మాణం చేపట్టాలి : బీజేపీ



చౌటుప్పల్, జూన్ 18(మనం న్యూస్) : చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 80శాతం పైగా మురుగునీరు, వర్షపు నీరు వలిగొండ రోడ్డులోని మొండికుంట కాల్వ గుండా ప్రవహిస్తుందని, కనుక భవిష్యత్తు అవసరాలకనుగుణం గా 200 మీటర్ల పొడవుతో కల్వర్టు పూర్వపు యధాస్థితి ఉండేలా నిర్మాణం చేపట్టాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు డిమాండ్‌చేస్తూ గురువారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అంతకుముందు చౌటుప్పల్ నుండి వలిగొండ రోడ్డులోని సర్వేనెంబర్ 174,175,176లో మురుగునీరు ప్రవహిస్తున్న మొండికుంట కాల్వ ప్రదేశాన్ని వారు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 2020 సంవత్సరంలో మొండికుంట కాల్వ స్థలం ఆక్రమణ గురించి అప్పటి మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి, కలెక్టర్‌కు విన్నవించామని తెలిపారు. 35 మీటర్ల పొడవుతో కల్వర్టు నిర్మాణం వంద ఫీట్ల వెడల్పుతో మొండికుంట కాల్వ నిర్మాణం జరుగుతుందని చెప్పారన్నారు. మొండికుంట కాల్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసినట్టు తెలిపారు. అదే స్థలంలో ఇప్పుడు మళ్లీ 20 మీటర్ల పొడవు కూడా లేకుండా కల్వర్టు పునర్నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. 174,175,176 సర్వేనెంబర్ల భూమిలో పరిమితికి మించి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోరారు. సర్వే నిర్వహించి, సరిహద్దులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేశ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, నాయకులు కాయితి రమేశ్‌గౌడ్, వంగాల రమాకాంత్‌గౌడ్, వరగంటి భాను, దిండు భాస్కర్‌గౌడ్, పబ్బు వంశీ, పబ్బతి శేఖర్, బాతరాజు ప్రవీణ్, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, బాతరాజు లింగస్వామి, బాబు, కాయితి నరేందర్ పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న నాదెళ్ల బాలకృష్ణకి పౌర సన్మానం

కోదాడ, జూన్ 18(మనం న్యూస్) : కోదాడ రూరల్ సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్, సత్యమేవ జయతే సేవా సమితి వ్యవస్థాపకులు నాదెళ్ల బాలకృష్ణ ప్రతిష్ఠాత్మక 'శ్రమశక్తి' అవార్డును అందుకున్న సందర్భంగా మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పౌర సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ ప్రజలు శాలువా బొకేతో బాలకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆయన విద్యుత్ శాఖలో ప్రజలకు అందిస్తున్న సేవలకు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ మంత్రి వివేక్ చేతుల మీదుగా ప్రపంచ కార్మిక



దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 1 తారీఖున ఈ అవార్డును ప్రదానం చేసిందని అన్నారు. ఈ సందర్భంగా రెడ్లకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నాదెళ్ల బాలకృష్ణని ఘనంగా సన్మానించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పోలంపల్లి కుటుంబరావు, వైస్ సర్పంచి మల్లెల ప్రసాద్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, విద్యుత్ శాఖ సిబ్బంది తిరుపతిరావు, శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు రామారావు, అంబరీష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డు అదుపు లేకుండా కరెంటు కోతలు

## నేరేడుచర్ల ట్రాన్స్కో ఏఈపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలి

నేరేడుచర్ల జూన్ 18 మనం న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలో అడ్డఅదుపు లేకుండా గంటల తరబడి పూటల తరబడి కరెంటు కోతలు విధిస్తున్న నేరేడుచర్ల కరెంటు ఏఈ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తక్షణమే బదిలీ చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలో గల రాంపురం రోడ్డు పాత నేరేడుచర్ల సరస్వతీ శిశు మందిర్ ఏరియాలో ప్రతిరోజు ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా గంటల తరబడి కరెంటు కోతలు విధిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఎప్పుడు కరెంటు పోతుందో ఎవరికి అర్థం కాదని , ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకు కరెంటు కోత ఉంటుందని ముందస్తు ప్రకటనలు చేసి ఆ నియమావళి పాటించకుండా ఇష్టమొచ్చిన రీతిలో



ప్రవర్తిస్తున్నారని అడిగే నాథుడే లేదని కనురెప్పపాటు కూడా కరెంటు పోకుండా చూస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ నేరేడుచర్ల లో కనురెప్ప పాటు కూడా కరెంటు ఉండటం లేదని ఇందుకు ఎవరు బాధ్యత వహించాలని విపరీతంగా ఎండలు ఉంటుంటే కరెంట్ కట్ చేసి ఏసి రూముల్లో కూర్చుని ఇన్వర్టర్ కింద కూర్చొని వెకిలి ఆనందం పొందుతూ మతిభ్రమించిన వారిలా ప్రవర్తిస్తున్న కరెంటు ఏఈ ని సస్పెండ్ చేయాలని లేదా లీవ్ పై పంపించాలని ఆయన హుజూర్నగర్ డిఇ కి సంబంధిత అధికారులకి విజ్ఞప్తి చేశారు. చీటికిమాటికి ఎందుకు కరెంటు పోతుందో తక్షణమే అఖిలపక్ష సమావేశం పెట్టి వివరించాలని ప్రత్యేకించి ఒక ప్రాంతానికి కరెంటు పోవడం ఏమిటని గంటకు ఐదు సార్లు కరెంటు వచ్చి పోతుందని డ్యూటీ చేసే విధానం ఇదేనా అని డ్యూటీ చేయడం చేతకాకపోతే రాజీనామా చేసి విశ్రాంతి తీసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. ఆయన వెంట మాజీ మండల సిపిఐ కార్యదర్శి రావుల సత్యం సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పిల్లుట్ల కనకయ్య సిపిఐ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ రాంబాబు ఉన్నారు.

# ఫీజుల భారం మోయలేకపోతున్న పేదలు

సూర్యాపేట టౌన్, జూన్ 18, మనం న్యూస్: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదని, దీంతో పేద విద్యార్థులు ఫీజుల భారం మోయలేక



ఇబ్బందులు పడుతున్నా రని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు తమ తెలంగాణ రాజ్యాధికార పార్టీ దృష్టి కి వచ్చిందని, ఆ పాఠశాలు ఇలాగే అధిక ఫీజులు వసూలు చేస్తే తమ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పేద విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తాము నిరంతరం పోరాటం చేస్తామని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు చట్టబద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పార్టీ విభాగం ఎల్లప్పుడూ అండుబాటులో ఉండి, వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వివి ఎన్ క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లో పార్కు కొరకు వదిలివేసిన స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టారని, దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆ కట్టడాన్ని సందర్శించి, విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మామిడి శోభన్, జిల్లా యువజన అధ్యక్షుడు కోలా కరుణాకర్, లింగాల సైదులు, సూపర్ సైదులు, నేలచర్ల మధు, దీపమల, రంప శ్రీదేవి, కుంభం వెంకన్న, మధు, రఘు, శేఖర్, విజయ్, గౌస్ బాయ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**సర్పంచ్ పులనగారి నాగేశ్వరిఅశ్విన్‌కుమార్‌గౌడ్**



చౌటుప్పల్, జూన్ 18(మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పులనగారి నాగేశ్వరిఅశ్విన్ కుమార్‌గౌడ్ తెలిపారు. గురువారం చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ గ్రామం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ నాగేశ్వరి తమ ఇద్దరు పిల్లలను చేర్పించి, అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా నాగేశ్వరి మాట్లాడారు. పీపల్‌పహాడ్ పాఠశాల అభివృద్ధే తన మొదటి ప్రాధాన్యత అన్నారు. 25 మంది విద్యార్థులను ప్రభుత్వ బడిలో గురువారం చేర్పించినట్లు తెలిపారు. గ్రామంలోని సమస్యలను అంచెలంచెలుగా పరిష్కరించేందుకు తన వంతు కృషిచేస్తానని చెప్పారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, విద్యార్థుల తల్లిదండ్రుల విశ్వాసాన్ని పెంచారు. ఉపసర్పంచ్ బకనగారి శ్రావణ్‌కుమార్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు ఉమాదేవి, కార్యదర్శి గీతారెడ్డి, వార్డుసభ్యులు ఎర్ర సువర్ణఅంజయ్య, ఎర్ర మహేశ్, బద్దం సుధాకర్, మాదగోని గాలయ్య, ఎర్ర పూజపరమేశ్, గట్టు మల్లేశ్, కొండ మమత, కారోబార్ ఎర్ర దానయ్య, పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారిగా ప్రమీల



సంస్థాన్ నారాయణపురం, జూన్ 18, మనం న్యూస్ : మండల ప్రత్యేక అధికారిగా గురువారం జిల్లా డిప్యూటీ కలెక్టర్ కెసి.ప్రమీల బాధ్యతలు చేపట్టారు.అనంతరం మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం,తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూరీ భ గాంధీ గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు.వరి ధాన్యం తలలింపులో జరుగుతున్న ఆలస్యాన్ని రైతులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.బస్తాకు 40 కిలోల తూకంకి బదులు 42 కిలోలు జోకుతున్నట్లు మరి కొంతమంది రైతులు ఆమెకు వివరించారు.అధిక తూకం వల్ల నష్ట పోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమె వెంట ఎంఈఓ గోలి శ్రీనివాస్,ఆర్ ఐ జుబేర్ తదితరులు ఉన్నారు.



# తక్షణమే పూరిండ్లను గుర్తించాలి

**ఇందిరమ్మ ఇళ్ల పిడి సిద్ధార్థ**

చిలుకూరు, జూన్ 18 (మనం న్యూస్): గ్రామ పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లోని పూరిళ్లను తక్షణమే గుర్తించి జాబితాను వెంటనే తయారు చేయాలని ఇందిర్మ ఇళ్ల పీడీ సిద్ధార్థ అన్నారు. 'గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులతో ఇందిర్మ ఇళ్లపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. గుడిసెల్లో నివసిస్తున్న వారిని గుర్తించి వారికి వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. గుడిసెల "జాబితాలో అలసత్వం చేయవద్దునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, ఏఈ జేఎస్ఎన్ మూర్తి, ఏపీఓ వీరబాబు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 11వ తరగతి సైన్స్ స్ట్రీమ్ ప్రవేశాలకు చివరి అవకాశం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 17 (మనం న్యూస్) : పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరిలో 11వ తరగతి సైన్స్ స్ట్రీమ్ ప్రవేశాలకు చివరి అవకాశం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 11వ తరగతి సైన్స్ స్ట్రీమ్ (ఎంపీసీ & బైపీసీ)లో ఖాళీలు ఉన్నందున ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 22వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులు అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేరేందుకు ఇబ్బందులు పడకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్రీయ విద్యాలయాల్లో నాణ్యమైన




విద్యను తక్కువ ఫీజులతో అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు మరియు బాలికలకు సంవత్సరానికి రూ.7,800 మాత్రమే ఫీజు ఉండగా, జనరల్ మరియు ఓబీసీ విద్యార్థులకు సంవత్సరానికి రూ.12,600 ఫీజు వర్తిస్తుందని తెలిపారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తిగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (KVS) ప్రవేశ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఖాళీల భర్తీలో మొదటి ప్రాధాన్యత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు, అనంతరం ప్రైవేట్ ఉద్యోగులు మరియు వ్యాపారవేత్తల పిల్లలకు ఇవ్వబడుతుందని వివరించారు. అర్హత గల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.



# భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో మొక్కల పెంపకం కీలకం

సూర్యాపేట టౌన్, జూన్ 18, మనం న్యూస్: పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో మొక్కల పెంపకం అత్యంత కీలకమని డిఎఫ్ఓ కె దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సందర్భంగా అటవి శాఖ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి మనుగడను కాపాడడం కూడా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు కృతనిశ్చయంతో ముందుకు రావాలన్నారు. అడవుల విస్తీర్ణం పెరగడం వలన వర్షపాతం మెరుగుపడటంతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని వివరించారు. గ్రామాలు, పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రహదారుల వెంట పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం ఆ శాఖ కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ప్రజలకు మొక్కల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించిన అధికారులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఎఫ్ ఆర్ ఓ జె ఆదిత్య, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో 30 పలకల ఆసుపత్రి చేయాలి



తిరుమలగిరి జూన్ 18 (మనం న్యూస్) : తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) ని 30 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలని , ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు పెంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి హెచ్ సి లో ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఉన్నారని అదనంగా జనరల్ వైద్యులను నియమించాలన్నారు. మండలంలో ఆరు సబ్ సెంటర్లు మాత్రమే ఉన్నాయని అదనంగా సబ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీలుగా ఏర్పాటైన బంజారా తండాలలో కూడా సబ్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. పిహెచ్‌సి లో అన్ని రకాల రక్త/ మూత్ర పరీక్షలు చేసేందుకు బీపీ షుగర్ థైరాయిడ్ కొలెస్ట్రాల్ ప్లేట్లెట్స్ లాంటి టెస్టులను ఉచితంగా చేసేందుకు ల్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆయుర్వేదిక్ వైద్యం నిరంతర ప్రక్రియగా జరగాలని, మందుల పంపిణీ మరింత పెంచాలని కోరారు. అధికారులు ప్రజా ప్రతినిధులు మండలంలో వర్షాకాలం సమీపిస్తుండడంతో గ్రామాలలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలున్నందున ప్రజలను అప్రమత్తం చేసే అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలు సీజనల్ వ్యాధులు రోగాల బారిన పడకుండా నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కదారి లింగయ్య, కడెం లింగయ్య,వనం సోమయ్య, కటారి లక్ష్మి, బూర్గుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడులను ప్రోత్సహించాలి

ఆత్మకూర్ ఎస్ , జూన్ 18 మనం న్యూస్ : విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి సర్కార్ బడులను ప్రోత్సహించాలని శెట్టిగూడెం గ్రామ సర్పంచ్ రాచకొండ పరమేష్ పిలుపునిచ్చారు. గురువారం హస్లా తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గుండ్లకుంట తండా, సంద్రల్ తండా లల్లో ప్రైవేట్ బడి వద్దు సర్కార్ బడే ముద్దు అనే నినాదంతో ప్రైవేట్ స్కూల్ వెళ్లే పిల్లలను శెట్టిగూడెం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లి తండ్రులను కలిసి వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో హస్లా తండా సర్పంచ్ వంకుడోత్ బుజ్జి మంగ్యా, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు క్రాంతి, వార్డు మెంబెర్ అజ్మీర హరి, గంగరబోయిన వెంకన్న, కంచర్ల లక్ష్మా రెడ్డి, అంగన్వాడీ టీచర్ అజ్మీరా భద్రమ్మ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





## బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం

పాలకీడు జూన్ 18, (మనం న్యూస్) : సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాలకీడు మండల కేంద్రంలో గుడుగుంట్లపాలెం రైతు వేదిక నందు మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో గురువారం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల తహసీల్దార్ వాజిద్ అలీ, మాస్టర్ ట్రైనర్ శ్రీనయ్య, ఎమ్మార్ఐ రవీంద్ర బాబు,జీపీవోలు సూపెర్వైసర్లులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (మనం న్యూస్) : ఆలేరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదులు, విద్యార్థుల హాజరు, భోజనశాల, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మొత్తం ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు , మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆహార నాణ్యత మరియు నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







## దండు మైసమ్మ దేవస్థానం ఈవోగా శ్రీనివాస్ రెడ్డి

ఆత్మకూర్ ఎస్.జూన్ 18 మనం న్యూస్ : మండల పరిధిలోని నెమ్మికల్ లో గల దండు మైసమ్మ అమ్మవారి దేవాలయం ఈవోగా వై. శ్రీనివాసరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన సూర్యాపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఈవోగా పనిచేసి బదిలీపై ఇక్కడకి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ ఇన్ ఛార్జ్ ఈఓ గా పనిచేసిన జయరామయ్య బదిలీపై హైదరాబాద్ వెళ్లారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఈవో కుశలయ్య, సీనియర్ అసిస్టెంట్ శంకర్, జూనియర్ అసిస్టెంట్ మద్ది శ్రీనివాస్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీల పని వేళలు మార్చాలి

తుంగతుర్తి : జూన్ 18,( మనం న్యూస్) : బిసి గురుకుల సొసైటీ పరిధిలోని రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీల పనివేళలు మార్చాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తన్నీరు గిరిప్రసాద్ అన్నారు.గురువారం బిసి గురుకులాల డిగ్రీ కళాశాల అధ్యాపకులతో కలిసి సంబంధిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,గురుకులాల సెక్రటరీ బడుగు సైదులు, డాక్టర్ కేతూరి వెంకటేష్ లను కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈమేరకు ప్రస్తుతం ఉదయం 8 నుంచి సాయంత్రం 4:30వరకు డిగ్రీ కాలేజీలు కొనసాగుతున్నాయి. తాజాగా ఆ పనివేళలను ఎస్సీ గురుకులాలలో మార్పు చేసిన విధంగా,ఉదయం 9:30నుంచి సాయంత్రం 4 వరకే పరిమితం చేయాలని అన్నారు. పాఠశాల విద్యకు సంబంధించి పనివేళలు ఉండటంతో గురుకుల డిగ్రీ కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సుముఖత చూపడం లేదని,ఈ నేపథ్యంలో పనివేళలు మార్చాలని సుదీర్ఘకాలంగా అధ్యాపకులు కోరుతున్నారు. అందుకు అనుగుణంగా సొసైటీ ఉన్నతాధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజశ్రీ,ట్రెజరర్ రవితేజ, దివ్యవాణి,సుమాంజలి, లావణ్య,మహేష్, సత్యనారాయణ,సునీత గౌరీ, దీప్తి తోపాటు రాష్ట్రంలోని బీసీ గురుకులాల డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 ( మనం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో, తుర్కపల్లి పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం రోజున తుర్కపల్లి పరిధిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) బియ్యాన్ని గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు ఆలేర్ పరిసర ప్రాంతాల నుండి పీడీఎస్ బియ్యాన్ని సేకరించి గజ్వేల్, సిద్ధిపేట ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడైంది. పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా అందులో సుమారు 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



**నిందితుల వివరాలు**

కేతవత్ ప్రభాస్, తండ్రి శ్రీను, వయస్సు 20 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, నివాసం: కంధిగడ్డ తండా, ఆలేర్ మండలం.

బానోత్ శివ, తండ్రి లచ్చీరామ్, వయస్సు 20 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, నివాసం: కంధిగడ్డ తండా, ఆలేర్ మండలం.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు**

ఒక డీసీఎం వాహనం, 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, కొనుగోలు చేయడం లేదా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ రవాణా లేదా నిల్వల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కేసు జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ , డీఎస్పీ పి. శ్రీనివాస్ నాయుడు మరియు యాదగిరిగుట్ట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శంకర్ పర్యవేక్షణలో, తుర్కపల్లి ఎస్ఐ మహమ్మద్ తఖియుద్దీన్ మరియు సిబ్బంది ఛేదించారు.

## యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

# అత్యంత అరుదైన అత్యవసర శస్త్రచికిత్స

నల్గొండ -జూన్ 18 ( మనం న్యూస్) : మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్, బహుళ అవయవ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 55 ఏళ్ల రోగి ప్రాణాలను కాపాడారు. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన వుయ్యాల నర్సింహ అనే రోగి గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు దిగువ భాగ నొప్పి,వణుకులతో కూడిన జ్వరం, ఆకలి లేకపోవడం,మల విసర్జన కాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. ఇతర ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ అప్పెండిక్స్ శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. సమగ్ర వైద్య పరీక్షలు, స్కానింగ్, ల్యాబ్ పరిశోధనల అనంతరం రోగికి సెప్సిస్ విత్ మీణూ, సీకల్ పర్ఫొరేషన్ (పేగు చీలిక), అప్పెండిక్యులర్ అబ్సెస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు.




### అత్యంత అరుదైన అత్యాధునిక అత్యవసర శస్త్రచికిత్స

డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఆధ్వర్యంలో రోగికి క్రింది అత్యవసర శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు: ఎమర్జెన్సీ ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ ం రైట్ హేమికోలెక్టమీ ం ఇలియోట్రాన్స్‌వర్స్ సైడ్-టు-సైడ్ అనాస్టమోసిస్ ఈ శస్త్రచికిత్సను 05--04--2026న జనరల్ అనస్థీషియా కింద విజయవంతంగా నిర్వహించారు.

### శస్త్రచికిత్సలో గుర్తించిన అంశాలు

సీకమ్ భాగంలో పేగు చీలిక, సుమారు 150 మిల్లీలీటర్ల పుళ్లతో కూడిన ఇన్ఫెక్షన్ ద్రవం, సీకమ్, అసెండింగ్ కోలన్, ట్రాన్స్‌వర్స్ కోలన్ ప్రాంతాల్లో బహుళ గాయాలు, శస్త్రచికిత్స అనంతరం రోగికి ఐసీయూలో మల్టీడిసిప్లినరీ క్రిటికల్ కేర్ బృందం పర్యవేక్షణలో చికిత్స అందించారు. బయాప్సీ మరియు హిస్టోపథాలజీ పరీక్షల్లో తీవ్రమైన ట్రాన్స్‌మ్యూరల్ నెక్రోసిస్, నెక్రో-ఇన్‌ఫ్లమేటరీ ఎక్సుడేట్, పర్ఫొరేషన్ పెరిటోనిటిస్ అమిబిక్ కొలైటిస్‌కు సంబంధించిన లక్షణాలు, క్యాన్సర్ లక్షణాలు లేని రియాక్టివ్ లింఫ్ నోడ్స్, గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. సమయానికి వ్యాధిని గుర్తించడం, అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించడం వల్లే రోగి ప్రాణాలకాపాడగలిగామని వైద్యులు వెల్లడించారు.

### శస్త్రచికిత్స అనంతరం రోగికి

ఇంటెన్సివ్ క్రిటికల్ కేర్ పర్యవేక్షణ, ఐవి ద్రవాలు, బ్రాడ్-స్పెక్ట్రమ్ యాంటీబయాటిక్స్, డయాబెటిస్ నియంత్రణ, ఇన్సులిన్ థెరపీ, రక్తపోటు నియంత్రణ, పోషకాహార మరియు సహాయక చికిత్స, అందించగా రోగి క్రమంగా కోలుకుని స్థిర స్థితికి చేరుకున్నాడు.

రోగి రేడియేషన్ మరియు కీమోథెరపీని విజయవంతంగా పూర్తిచేశారు. తీవ్రమైన రేడియేషన్ సంబంధిత దుష్ప్రభావాలు కనిపించలేదు. చికిత్స మొత్తం సమయంలో రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా కొనసాగింది. తదుపరి వజైనల్ బ్రాకీథెరపీ (ఎదీ) ఫాలోఅప్ సూచనలతో డిశ్చార్జ్ చేశారు. అత్యంత ప్రమాదకర అత్యవసర శస్త్రచికిత్స అనంతరం రోగి విజయవంతంగా కోలుకున్నాడు. తీవ్రమైన కడుపు ఇన్ఫెక్షన్, సెప్సిస్‌ను అదుపులోకి తీసుకువచ్చారు. రోగి హీమోడైనమిక్ పరిస్థితి స్థిరపడింది. క్లినికల్ మెరుగుదల అనంతరం ఐసీయూ నుండి గదికి తరలించారు. పేగుల పనితీరు క్రమంగా సాధారణ స్థితికి వచ్చింది. పోస్ట్-ఆపరేటివ్ ప్రధాన సమస్యలు ఏవీ తలెత్తలేదు డయాబెటిస్, రక్తపోటును సమర్థవంతంగా నియంత్రించారు. ఫాలోఅప్ సూచనలతో రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేశారు

### వైద్యుల అభిప్రాయాలు

"సెప్సిస్‌తో కూడిన సీకల్ పర్ఫొరేషన్ అనేది ప్రాణాపాయ అత్యవసర పరిస్థితి. చికిత్స ఆలస్యం అయితే బహుళ అవయవ వైఫల్యానికి దారి తీస్తుంది. ఈ కేసులో తక్షణ శస్త్రచికిత్స, దూకుడైన పోస్ట్-ఆపరేటివ్ చికిత్స వల్ల రోగిని విజయవంతంగా కాపాడగలిగాం."

*- డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, యశోదా హాస్పిటల్స్, మలక్‌పేట్.*

"రోగి సెప్సిస్, మెటబాలిక్ సమస్యలతో అత్యంత విషమ పరిస్థితిలో చేరాడు.నిరంతర ఐసీయూ పర్యవేక్షణ, సమన్వయ క్రిటికల్ కేర్ చికిత్స రోగిని స్థిరపరచడంలో కీలక పాత్ర పోషించాయి."

*- డా. కలాధర్ ఎస్, సీనియర్ కన్సల్టెంట్ ఒ హెచ్‌వోడీ క్రిటికల్ కేర్ మెడిసిన్, యశోదా హాస్పిటల్స్, మలక్‌పేట్.*

"రోగికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు ఉండటంతో చికిత్స మరింత క్లిష్టమైంది. మల్టీడిసిప్లినరీ వైద్య నిర్వహణ, నిరంతర పర్యవేక్షణతో రోగి ఆరోగ్యంగా కోలుకున్నాడు."

*- డా. గుత్తా శశిధర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, యశోదా హాస్పిటల్స్, మలక్‌పేట్.*

ఈ కేసు ప్రాధాన్యత : రోగి సెప్సిస్, పేగు చీలికతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరడం. చికిత్స ఆలస్యమైతే బహుళ అవయవ వైఫల్యం, మరణం సంభవించే అవకాశం ఉండటం. క్లిష్టమైన అత్యవసర గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ విభాగాల సమన్వయం కీలక పాత్ర పోషించడం. హిస్టోపథాలజీ పరీక్షల్లో అరుదైన అమిబిక్ కొలైటిస్ సంబంధిత పేగు చీలిక లక్షణాలు బయటపడటం. సమయానికి ఐసీయూ నిర్వహణ, ఇన్ఫెక్షన్ నియంత్రణతో రోగి ప్రాణాలను కాపాడగలగడం. అత్యాధునిక అత్యవసర జీర్ణాశయ శస్త్రచికిత్స సదు-పాయాల ప్రాముఖ్యతను ఈ కేసు చాటిచెప్పడం. మలక్ పేట్, యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన. ఈ విజయవంతమైన చికిత్స మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక జీర్ణాశయ శస్త్రచికిత్స నైపుణ్యం, అత్యవసర క్రిటికల్ కేర్ సేవలు, సమన్వయ వైద్య విధానానికి నిదర్శనమని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ తెలంగాణలో అత్యాధునిక గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సలు, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్,మినిమల్లి ఇన్వేసివ్ ప్రొసీజర్లలో యశోదా ఆసుపత్రి అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, వరల్డ్ క్లాస్ ఐసీయూ సదు-పాయాలు, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం సహకారంతో ప్రాణాపాయ పరిస్థితులను కూడా వేగంగా, సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. క్లిష్టమైన కేసులను విజయవంతంగా నిర్వహించడం ద్వారా రోగి-కేంద్రిత వైద్య సేవలు, అత్యాధునిక సాంకేతికత, మానవీయ వైద్య సంరక్షణ అందించడంలో యశోదా ఆసుపత్రులు తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నాయని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378.

# అర్వపల్లి ఎస్సై ఈటా సైదులు సస్పెండ్



జాజిరెడ్డిగూడెం, జూన్ 18(మనం న్యూస్) : నాగారం సర్కిల్ పరిధిలోని అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఈటా సైదులను బుధవారం జిల్లా ఎస్పీ కె నరసింహ సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడమే కాకుండా, ఒక కీలక ఫోక్సో కేసు వ్యవహారంలో అనుచిత ప్రమేయం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలను సీరియస్‌గా పరిగణించిన ఉన్నతాధికారులు ఈ చర్య తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.పలు కేసుల్లో ఆధారాలను తారుమారు చేసి అవినీతి, అక్రమాలను పాల్పడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనల పై ఉన్నతాధికారులు ప్రాథమిక స్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా తక్షణ చర్యగా సస్పెన్షన్ విధించినట్లు సమాచారం. ఈ పరిణామం పోలీస్ విభాగంలో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. విచారణ అనంతరం మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. ఎస్సై ఈట సైదులు సస్పెండ్ కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ రైతులు బాంబులు, కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కుంచమర్తి గ్రామానికి చెందిన ఎండి అమీనుద్దీన్ , బట్టు వెంకన్న సతీష్ ఉపేందర్ వెంకన్న లింగయ్య శ్రీరాములు ఉన్నారు.



# ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ పూజలు

పెన్ పహాడ్ జూన్ 18(మనం న్యూస్):మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండా గ్రామంలో సర్పంచ్ ధరావత్ కవిత రవీందర్ ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టిన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ పూజలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి ఉదయం నుండి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది వేదమూర్తులైన ఇరువంటి వెంకటరమణ శాస్త్రి పురోహిత బృందంచే హోమములు, ప్రత్యేక పూజలు నిర్వహించగా సర్పంచ్ దంపతులు అదేవిధంగా పలువురు దంపతులు, గ్రామంలోని భక్తులు మహిళలు హోమాల వద్ద ఆసీనులయ్యారు అనంతరం నాభి శిలలను డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో పురవీధుల గుండా ఇంటింటికి ఊరేగింపు ద్వారా వెళ్లారు కాగా నేడు కూడా పూజలు నిర్వహించనుండగా శనివారం బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్ట మహోత్సవాన్ని వేదమంత్రాలు నడుమ ప్రతిష్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గ్రామానికి విచ్చేసిన బంధువులు భక్తులు రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు శివకృష్ణ, మాజీ ఎంపిటిసి రమేష్ నాయక్, గ్రామస్తులు కిషన్ నాయక్ బాలు నాయక్, భరత్ నాయక్, ధరావత్ సైదా, ధరావత్ నాగేందర్, పీక్ల సోమ్లా, హాటియ, సైదా, నాగులు, శీను, వెంకన్న, నరేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా గ్రామ పెద్దలు

### -ఆర్థిక సహాయం అందజేత

ఉప్పునుంతల, జూన్ 18 (మనం న్యూస్): మండలంలోని దేవదారికుంట తండాకు చెందిన కాట్రావత్ బిచ్చి అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం గ్రామ సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్, వార్డు సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అలాగే గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కాట్రావత్ రాజేష్, వార్డు సభ్యురాలు మూడవత్ సాలి కూడా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా మృతురాలి కుటుంబానికి ధైర్యం చెప్పి పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్, ఉప సర్పంచ్ మంగమ్మ చంద్రు, వార్డు సభ్యులు ఇస్లావత్ బలరాం, భీముడు, మూడవత్ సాలి, కానిస్టేబుల్ రాజేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మూడవత్ మూన్య, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, చంద్రశేఖర్ తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అదేవిధంగా దేవదారికుంట తండా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

# దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**విద్యార్థుల ప్రతిభకు నగదు పురస్కారం అందించడం అభినందనీయం**

**ఎంఈఓ నకిరేకంటి రవి**

**విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుంది: డాక్టర్ సుధీర్ కుమార్**



పెన్ పహాడ్ జూన్ 18(మనం న్యూస్): దాతలు అందించే సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దాతలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినందనీయమని ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి అన్నారు గురువారం మండలంలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన సూర్యాపేటలో మన అమ్మ ఆస్పటల్ అధినేత డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ మండలంపై ఉన్న మక్కువతో 2025 26 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో ప్రధమ,ద్వీతీయ స్థానాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 8 ఉన్నత, కేజీబీవీ, మోడల్ స్కూల్,మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలల 26 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందించడం కోసం ప్రకటించగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షత వహించి మాట్లాడారు దాత సుధీర్ కుమార్ చిన్ననాటి నుండి అనేక ఇబ్బందులు శ్రమలకు ఓర్చి ఉన్నతంగా చదువుకొని డాక్టర్ వృత్తిని ఎంచుకొని అంచలంచలుగా ఎదిగారని దాంట్లో భాగంగానే స్థానిక మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్గా సేవలందించినప్పుడు మోడల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్ది రాష్ట్రస్థాయి అవార్డును పొందారని తాను చూపిన చొరవతోనే రాష్ట్రంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆనాటి ప్రభుత్వం ఉత్తమంగా తీర్చిదిద్దని నాటి గవర్నర్ పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విజిట్ చేసి డాక్టర్ సుదీర్ ను ప్రశంసించారన్నారు ఇప్పటికి తక్కువ ఖర్చుతో రోగులకు అద్భుతమైన సేవలు అందిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించడం గర్వకారణం అన్నారు అనంతరం దాత సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు తన తల్లిదండ్రులు రోజువారి కూలీలని వారి రెక్కల కష్టశీ తోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అందుకే ఉత్తమంగా చదివి విద్యార్థులకు సహాయం చేయాలనే తపనతోనే ఈ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు ఏ విద్యార్థికైనా మొదటగా అందించిన ప్రతిభ పురస్కార బహుమతి జీవితాంతం గుర్తుంటుందని తెలిపారు ప్రభుత్వాలు కూడా ఉచిత విద్యకు, ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు విద్యార్థులకు సుమారు 50వేల రూపాయల నగదు పురస్కారం తోపాటు మెమొంటోలను అందించారు. అంతకుముందు పలువురు మాట్లాడుతూ వృత్తి పట్ల నిబద్ధత అంకితభావంతో సమాజ సేవలో విద్యాసేవలో తనదైన ముద్రవేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న డాక్టర్ సుధీర్ కుమార్ ను కొనియాడారు విద్యార్థులు దాతల సహకారాన్ని ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తోటి వారికి సహకారం అందించాలని సూచించారు ఇందుకు సమన్వయం చేసిన ఉపాధ్యాయులు సంధ్యాల వినోద్ ను ప్రశంసించారు అనంతరం మండల విద్యాశాఖ తరఫున దాత సుధీర్ కుమార్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ధరావత్ వస్త్రం నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకూరి అంజయ్య, ఎర్రం శెట్టి రవీందర్ బాబు, సంధ్యాల వినోద్ కుమార్, శ్రీపాది ఉపేందర్,ఆనంద్ భాస్కర్, హుజూర్నగర్ మన అమ్మ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దొంగరి సురేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (మనం న్యూస్) : జిల్లాలో వానాకాలం పంటల సాగుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వ్యవసాయ మరియు ఉద్యాన వన శాఖ లను,గౌరవ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ,జూమ్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమీక్ష సమావేశం లో ఎరువుల నిల్వలు మరియు ఎరువులు కొనుగోలు కోసం రూపొందించిన యాప్ పై సమీక్షించి , జిల్లాలో యూరియా నిల్వ లు సరిపడ ఉన్నాయని ఎలాంటి కొరతలు లేకుండా యూరియా ను ముందుగానే తెప్పించ వలసింది గా ,జిల్లా వ్యవసాయ అధికారి నీ ఆదేశించారు. యూరియా యాప్ ను రైతులు అందరూ సక్రమంగా వినియోగించే విధంగా,ప్రచారంచేయాలని ఆదేశించారు. యూరియా యాప్ లో ఒక ఎకరానికి 2 యూరియా బస్తాలు అందుబాటులో ఉంచడం జరుగుతుంది అని తెలియచేశారు. తదుపరి ఫార్మర్ రిజిస్ట్రీ గురించి సమీక్ష నిర్వహించి, ఇప్పటి వరకు జిల్లాలో 67 శాతం పూర్తి అయింది అని మిగతా 23 శాతం కూడా పూర్తి చేయాల్సింది గా మండల వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రైతు అందరూ స్వచందగా ముందుకు వచ్చి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాల్సింది గా ,రైతులని విజ్ఞప్తి చేశారు, ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని యెడల ,రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందుటకు అర్హులు కారు అని తెలియచేశారు. తదుపరి ఎల్నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితుల దృశ్య పంట మార్పిడి చేసుకోవాల్సింది గా , రైతులకు విజ్ఞప్తి చేశారు, ఈ వానకాలానికి 47,000 ఎకరాల కంది సాగు , లక్ష్యని నిర్దేశించారు. తప్పని పరిస్థితుల్లో, వరి పంట సాగుకు సన్న రకాల మాత్రమే సాగు చేయాల్సిందా గా సూచించారు. ఈ జూమ్ సమీక్ష సమావేశశీ లో, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , మరియు అదనపు కలెక్టర్ వెంక రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి రమణ రెడ్డి ,జిల్లా ఉద్యాన వన శాఖ మరియు పట్టు పారిశ్రామ అధికారిని హేమలత , సహాయ వ్యవసాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారులు,మండల ఉద్యాన వన శాఖ అధికారులు,పాల్గొనడం జరిగింది.

# మొహర్రం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి**

**నల్గొండ డీఎస్పీ శివరామ్ రెడ్డి**



నల్లగొండ --జూన్ 18 (మనం ప్రతినిధి) : రాబోయే మొహర్రం (ఆషూరా) పండుగ మరియు ఊరేగింపులను పురస్కరించుకుని, నల్గొండ సబ్-డివిజనల్ పోలీస్ అధికారి (డి.ఎస్.పి.) శ్రీ కె. శివరాం రెడ్డి గారు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు మరియు ముస్లిం మత పెద్దలతో పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణ, బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. గారు మాట్లాడుతూ మొహర్రం అనేది త్యాగానికి, పరమ పవిత్రతకు ప్రతీక అని, ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. డి.ఎస్.పి. గారి ముఖ్య సూచనలు మరియు ఆదేశాలు మత సామరస్యం: నల్గొండ పట్టణ మునుపటి సంప్రదాయాన్ని కాపాడుతూ, అన్ని వర్గాల ప్రజలు ఒకరికొకరు గౌరవించుకుంటూ మత సామరస్యంతో ఈ వేడుకలను జరుపుకోవాలని కోరారు. పీస్ కమిటీ సభ్యులు, పెద్దలు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ముందస్తు అనుమతులు ఉ మార్గాలు: మొహర్రం బీబీ కా అలవా మరియు తాజియా ఊరేగింపుల నిర్వాహకులు పోలీస్ శాఖ వారు సూచించిన మార్గాల్లోనే, నిర్ణీత సమయపాలన పాటిస్తూ ఊరేగింపులను ముగించాల్సి ఉంటుంది. భద్రతా చర్యలు: ఊరేగింపులు జరిగే మార్గాలలో విద్యుత్ లైన్లు తక్కువ ఎత్తులో లేకుండా విద్యుత్ శాఖ అధికారులతో, రోడ్ల మరమ్మతులపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిప్పుల గుండాల (అగ్ని గుండాలు) వద్ద చిన్న పిల్లల విషయంలో మరియు ఆయుధాల ప్రదర్శన (లాఠీలు/కత్తులు) చేసే సమయంలో నిర్వాహకులు అత్యంత జాగ్రత్తలు వహించాలి. సోషల్ మీడియాపై నిఘా: సోషల్ మీడియా (WhatsApp, Facebook, Instagram మొదలైనవి) వేదికలపై పోలీస్ ఐటీ కోర్ ప్రత్యేక నిఘా ఉంచుతుందని డి.ఎస్.పి. హెచ్చరించారు. పుకార్లు పుట్టించే వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ట్రాఫిక్ మళ్లింపు: ఊరేగింపుల సమయంలో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉ ఒడేందుకు కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు (ణఱజవతీంఱశీఅ) ఉంటుందని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. "నల్గొండ ఎల్లప్పుడూ శాంతిభద్రతల కు, గంగా-జమునా తహజీబ్‌కు మారుపేరు. యువత మరియు పండుగ నిర్వాహకులు ఉ ద్వేగాలకు లోనుకాకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో సహకరించి వేడుకలను విజయవంతం చేయాలి. శాంతిభద్రతల పరిరక్షణ కోసం మా బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం అందుబాటులో ఉ ంటాయి. అత్యవసర పరిస్థితుల్లో లేదా ఏదైనా అనుమానాస్పద సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు గానీ లేదా డైల్ 100 కి గానీ సమాచారం అందించాల్సిందిగా కోరడమైనది. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి టూ టౌ న్ సిఐ రాఘవరావు ఎస్సైలు సైదులు లచ్చిరెడ్డి హాశం భాయ్, తాహెర్ తదితర మత పెద్దలు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్‌లో గాలి వాన బీభత్సం

## నిలువ నీడ కోల్పోయిన నిరుపేద కుటుంబం



పెన్ పహాడ్ జూన్ 18(మనం న్యూస్) : మండలంలో గురువారం అకాల గాలి వాన బీభత్సం సృష్టించింది పలు గ్రామాలలో ఇండ్ల కప్పులు ఎగిరిపోగా వృక్షాలు నేలకూలడంతో పాటు విద్యుత్ అంతరాయం నెలకొన్నది మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో వీచిన భారీ ఈదురు గాలులకు, వర్షానికి ఒగ్గు రవి రమణ దంపతులు తన ముగ్గురు కుమార్తెలు అదే విధంగా తల్లిదండ్రులైన మిన్నయ్య ఎల్లమ్మ లతో నివాసం ఉంటున్న రేకుల ఇంటి పై కప్పు పూర్తిగా ఎగిరిపోయి సుమారు 30 మీటర్ల దూరంలో పడి పూర్తిగా ధ్వంసం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు తాము నిరుపేదలమని ప్రభుత్వం,అధికారులు తక్షణమే స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు... ఈ అకాల వర్షంతో వాతావరణం కొంత చల్లబడ్డప్పటికీ గాలి దుమారానికి బీద కుటుంబాలు చల్లా చేదురయ్యాయి మండలంలో ఏ ఏ గ్రామాల్లో బీభత్సం జరిగిందో రెవిన్యూ సిబ్బంది అంచనా వేసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, కూలిన విద్యుత్ స్తంభాలను విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు కూడా నష్టాన్ని అంచనా వేయాలని మండలంలోని గ్రామాలు ప్రజలు కోరుతున్నారు..





# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు పుస్తకాల దోపిడిని అరికట్టాలి

## బీసీ విద్యార్థి సంఘం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (మనం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రవేట్ స్కూల్లు ఇష్టరాజ్యాంగ ఫీజు పుస్తకాల దోపిడిపై , కఠిన చర్యలు తీసుకొవాలని యాదాద్రి జిల్లా డీఈవో బిక్షపతి కి వినతిపత్రం ఇచ్చి వారిని సన్మానించారు. సామాజికవేత నిమ్మల వీరన్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ ఫీజు పుస్తకాల దోపిడి చేస్తున్న ప్రైవేట్ స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే శానిటైజేషన్, బిల్డింగ్ సేఫ్టీ, టెట్ అర్హత,ఫైర్ సేఫ్టీ, బస్సుల ఫిట్నెస్, అధిక ఫీజులు, టీసీ విషయంలో వేధింపులు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లను గుర్తించి స్కూలు సీజ్ చేసి యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాల నీ కోరారు. ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాలు అమ్మడం పూర్తిగా నిషేధించా లన్నారు. ఎక్కడైనా పుస్తకాలు అమ్ముతున్నట్లు తెలిస్తే, ఆ స్కూళ్లను తక్షణమే సీజ్ చేయాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థుల రక్తం తాగుతున్న ప్రైవేట్ స్కూళ్లను గుర్తించి, వాటిని సీజ్ చేయాలని కోరారు. సరైన గుర్తింపు అనుమతులు లేని ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలనీ. శానిటైజర్ మరియు బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేని స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. టెట్ అర్హత లేని ఉపాధ్యాయులను తొలగించాలి. ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని స్కూళ్లపై యాక్షన్ తీసుకోవాలి. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి. యజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ స్కూల్ నుండి గవర్నమెంట్ స్కూల్ కి వస్తున్న విద్యార్థులను టీసీ విషయంలో వేధిస్తున్న స్కూళ్లను గుర్తించి, యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆవేదన వ్యక్తం చేశారు. బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడెన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజివేత్త నిమ్మల వీరన్న, ఎడ్ల మహాలింగం, ధరావత్ గిరిధర్ , సందీప్,రాకేష్, అజయ్,అఖిల్, యుగంధర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు అందించాలి

## ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్

### జూన్ 20న ఇందిరాపార్క్ ముందు న్యాయవాదుల ధర్నా




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నమోదు చేసుకున్న న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఏ ఐ ఎల్ యు) ఆధ్వర్యంలో జూన్ 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం రామన్నపేట బార్ అసోసియేషన్ హాల్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. మజీద్, కార్యదర్శి యాదాసు యాదయ్య కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఏ ఐ ఎల్ యు) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ, 2019 తర్వాత నమోదు చేసుకున్న వేలాది మంది న్యాయవాదులు ఇప్పటికీ హెల్త్ కార్డుల ప్రయోజనాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి న్యాయవాదికి, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య బీమా పరిమితిని పెంచడం, కుటుంబ సభ్యులు మరియు తల్లిదండ్రులను కూడా బీమా పరిధిలోకి తీసుకురావడం, రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఆసుపత్రులను ఎంపానెల్ చేయడం, అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌కు అదనపు నిధులు కేటాయించడం వంటి డిమాండ్ల సాధన కోసం న్యాయవాదులంతా ఐక్యంగా జూన్ 20న జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాలరాజు ,కునూరు శ్రీనివాస్, నోముల స్వామి, జెల్లా రమేష్ గడ్డం నరసింహ ,గాలి సుదర్శన్, శంకర్, అంకం నరేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఈగలపెంట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అచ్చంపేట ఎస్‌డీపీఓ పి. శ్రీనివాస్

అచ్చంపేట, జూన్ 18 (మనం న్యూస్) : అచ్చంపేట సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డీపీఓ) శ్రీ పి. శ్రీనివాస్ గారు గురువారం ఈగలపెంట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ రికార్డులు, వివిధ రిజిస్టర్లు, పెండింగ్ కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ఆయుధాలు, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణపై ఆరా తీశారు. స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు క్రైమ్ వెహికల్, ఇతర వాహనాలను తనిఖీ చేసి, పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఎస్‌డీపీఓ శ్రీ పి. శ్రీనివాస్ గారు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.

# భోజనశాలతో పాటు వంటగది నిర్మించాలి

## రూ.30 లక్షల వ్యయంతో భోజనశాల నిర్మాణ పనుల ప్రారంభం

ఉప్పునుంతల, జూన్ 18 (మనం న్యూస్): మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉప్పునుంతలలో విద్యార్థుల సౌకర్యార్థం భోజనశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రముఖ దాతృత్వ సంస్థ మద్దు బ్రదర్స్ (ఎం.ఎస్.ఆర్ ప్రాజెక్టు అండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్) వారి సౌజన్యంతో సుమారు రూ.30 లక్షల వ్యయంతో ఈ భోజనశాల నిర్మాణాన్ని చేపట్టడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న వందలాది మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని తరగతి గదులు, చెట్ల నీడలు లేదా ఇతర ప్రదేశాల్లో చేయాల్సి వస్తోంది. భోజనశాల నిర్మాణం పూర్తయితే విద్యార్థులు ఒకేచోట పరిశుభ్రమైన వాతావరణంలో కూర్చొని భోజనం చేసే అవకాశం కలుగుతుందని పాఠశాల వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే భోజనశాల నిర్మాణంతో పాటు ప్రత్యేక వంటగది (కిచెన్ షెడ్) కూడా నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు కోరుతున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వంట కార్యక్రమాలు ఆరుబయట నిర్వహించాల్సి వస్తోందని, ఎండలు, వర్షాలు, గాలులు వంటి వాతావరణ పరిస్థితుల కారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు.వంట నిర్వహిస్తున్న ఏజెన్సీ సిబ్బంది కూడా తగిన వంటగది లేకపోవడం వల్ల భోజనాల తయారీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# లావాదేవీల.. కోసమేనా?

సూర్యాపేట జూన్ 18 (మనం ప్రతినిధి) : వివరాల్లోకెళ్తే.. మట్టంపల్లి మండల పరిషత్ కార్యాలయ బీరువా తాళాలు పగలగొట్టి చెక్కులు రాసుకొని డబ్బులు డ్రా చేసుకున్నాడంటూ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ.. అధికారిపై తీవ్ర విమర్శలు గుప్పుమంటున్నాయి. కార్యాలయ పర్యవేక్షకులు (సూపర్డెంట్) సెలవు పెట్టడం ఆ పర్యవేక్షకుని సెక్షన్స్ సంబంధించిన బీరువా తాళం వేసుకొని వెళ్లడం జరిగింది.. దీంతో సెలవు లో ఉన్న పర్యవేక్షకుని సమాచారం ఇవ్వకుండానే.. అత్యుత్సాహంతో ఓ అధికారి.. సెలవు పై వెళ్లిన సూపరిండెంట్ విధి నిర్వహణలో భాగంగా తాను ఫైల్ ఇతర లావాదేవీలకు సంబంధించిన చెక్కులను బీరువాలో భద్రపరచడం అందరికీ తెలిసిన విషయమే... విచిత్రం ఏమిటంటే ఇదే కార్యాలయంలో... ఓ మండల స్థాయి అధికారి ఇన్చార్జిగా బాధ్యతలు..నిర్వహిస్తూ..వస్తున్నాడు.. ఈ నేపథ్యంలో ఆ.. అధికారి వ్యక్తిగత లావాదేవీల.. లేక ఇంకేమైనా కారణాల తెలియదేమో కానీ... ఇదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సిబ్బంది సమక్షంలో సాక్షంగా వీడియో తీస్తూ సెలవు పై వెళ్లిన సూపర్డెంట్.. బీరువా తాళాలు పగలగొట్టడం గమనార్హం.. ఈ నేపథ్యంలో...సెలవు పై వెళ్లిన సూపర్డెంట్ పొందుపరిచిన ఇతర ఫైల్స్ అదేవిధంగా వివిధ పనులకు సంబంధించిన చెక్కులు బీరువాలో నుండి స్వాధీనం చేసుకొని... తన ఇంచార్జ్ గా విధులు నిర్వహిస్తున్న కాలం అంటే నేటి వరకు.. జరిగిన వివిధ రకాల పనులకు సంబంధించి చెక్కులను రాసుకొని డ్రా చేసుకున్నాడంటూ ఆరోపణలు వినపడడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.. ఇది ఇలా ఉండగా మట్టంపల్లి మండలం లో పర్యవేక్షకులుగా విధులు నిర్వహించున్న సదరు అధికారి తన నూతన నివాసం గృహప్రవేశం ఉ ండడంతో సెలవు పై వెళ్లారు.. ఇంతలోనే ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం శోచనీయం.. ఇంత అర్జెంటు యుద్ధ ప్రాతిపదికన తాళం పగల కొట్టి..రాచకార్యం చక్క పెట్టాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని.. మండల ప్రజల నుండి వ్యక్తం వినిపిస్తున్న ..ప్రశ్న..

**నూతన ఎంపీడీవోల నియామకాలే కారణమా**

ఇటీవల జిల్లాలో కొన్ని మండలాల్లో నూతనంగా ఎంపీడీవోల ను పూర్తిస్థాయిలో నియామకానికి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం... ఈ నేపథ్యంలో...ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆ అధికారి... సదరు పూర్తిస్థాయి అధికారిగా ఎంపీడీవో బాధ్యతలు తీసుకుంటే... ఇంతకాలం విధులు నిర్వహించిన తనకు రావాల్సిన లావాదేవీలు రావేమో అని గ్రహించి ఆగమేఘాల మీద కార్యాలయనికి వచ్చి పర్యవేక్షకుల బీరువా తాళం పగల గొట్టి అందులో ఉన్న చెక్కులు వాటికి కావాల్సిన ఫైల్లు తీసుకొని వెళ్లి ఉ ండవచ్చనే అభిప్రాయాన్ని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుకోవడం కోసమెరుపు

**గతంలోనూ... ఆ అధికారిపై ఆరోపణలు**

ఇది ఇలా ఉండగా... ఆ మండల స్థాయి అధికారికి...ఇది కొత్తేమి కాదని గతములో ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన ఓ ఉద్యోగి.. అనారోగ్యం పాలై సెలవు పెట్టి హాస్పిటల్ కు వెళితే.. విధుల్లోకి చేరడానికి ఆలస్యం అవుతుందని వంకతో వెంటనే బీరువా తాళం పగలగొట్టి చెక్కులు తీసుకొని డబ్బులు డ్రా చేశారాని గతంలో ఆరోపణలు గుప్పుమన్నాయి. ఇదే విషయమై అప్పటి జిల్లా పరిషత్ సి. ఈ. ఓ అప్పారావు దృష్టికి సైతం తీసుకెళ్లినా పట్టించుకోలేదని విమర్శలు లేకపోలేదు... ఇదే అధికారి.. అనారోగ్య రీత్యా నెల రోజుల పాటు సెలవు పెడితే ఆ అధికారి స్థానంలో..హుజూర్ నగర్ యం పి ఓ కు. మట్టం పల్లి ఇంచార్జి యం పి డి ఓ గా భాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినప్పటికి ఎలాంటి చార్జీ ఆమెకు ఇవ్వకుండా ఇంట్లో కూర్చొని చెక్కుల మీద సంతకాలు చేసి పర్సంటేజీ తీసుకున్నారని అభియోగం ఉంది.

ఆ ఉద్యోగి...సెలవు పెట్టిన కాలంలో సుమారు పది లక్షలు చెల్లింపుల లావాదేవీలు.. జరిగాయని నాకు తెలియకుండా, నా సంతకం లేకుండా ఎలా లావాదేవీలు జరిగాయాని గ్రహించిన సదర్ ఎంపీడీవో... ఒక్కసారిగా కంగు తిని ఈ సంఘటన పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం అతన్ని పిలిచి మందలించడం జరిగిందని తెలుస్తోంది.. ఇంత జరిగినా..అతని పద్ధతిలో మాత్రం మార్పు రాలేదు.. ఇప్పుడేమో బీరువా తాళం పగలగొట్టి చెక్కులు తీసిన సంఘటన చూస్తే.. ఈ అధికారి చేసే పనుల వల్ల కార్యాలయ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొని తప్పు చేసిన వారిలా అపవాది ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి ఆ అధికారి పై చర్యలు తీసుకుంటారో లేక యథా రాజా తథా ప్రజా అన్న చందంగా ఉన్నతాధికారులు వ్యవహరిస్తారో వేచి చూడాలి మరి.

**విచారణ జరిపి శాఖ పర్యమైన చర్యలు జెడ్పి సీఈవో**

ఇదే విషయంపై జిల్లా పరిషత్ సీఈఓ ను మనం ప్రతినిధి వివరణ కోరగా నా దృష్టికి ఇప్పుడే వచ్చిందని దీనిపై సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయి నివేదిక కలెక్టర్ కు అందజేస్తామని విచారణలో అధికారి తప్పుని తేలితే చర్యలు తప్పవని జెడ్పి సీఈవో శిరీష స్పష్టం చేశారు.



# మృతుల కుటుంబాలకు పరామర్శ

**ఆర్థిక సాయం అందజేత**

ఉప్పునుంతల, జూన్ 18 ( మనం న్యూస్): మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన నిరంజన్ ఇటీవల మృతి చెందగా, గురువారం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ మృతుని కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా, మూడు రోజుల క్రితం మృతి చెందిన గ్రామానికి చెందిన జంగిలి చిన్న రాములు కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు బియ్యం అందజేసి తమ వంతు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బరిగెల శ్రీకాంత్, ఉప సర్పంచ్ రేణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిప్పర్తి బాల్‌రెడ్డి, శ్రీనివాసులు, సదానందమాచారి, వార్డు సభ్యులు భీమయ్య, అశోక్, మంజుల, రాఘవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నేటి బాలలే రేపటి భారత భవితకు పునాది

**ఒక్క చిన్నారిని కూడా వదలొద్దు**

**RBSK సేవలను మరింత పటిష్టంగా అమలు చేయాలని**

**డీఎంహెచ్‌వో డా. ఏ. శ్రీనివాసులు ఆదేశం**

మహబూబ్‌నగర్, జూన్ 18(మనం ప్రతినిధి) : జిల్లాలోని ప్రతి బాలబాలికకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ఆరోగ్యవంతమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (RBSK)ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం రామయ్యబౌలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC)లో నిర్వహించిన RBSK సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని 932 ప్రభుత్వ పాఠశాలలు, 1,255 అంగన్వాడీ కేంద్రాలు, 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 2,26,647 మంది బాలబాలికలకు ప్రణాళికాబద్ధంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. గుండె, కంటి, చెవి, జన్యుపరమైన వ్యాధులు, పోషకాహార లోపాలు వంటి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైతే పైస్థాయి ఆసుపత్రులకు తరలించి చికిత్సలు అందించాలని స్పష్టం చేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన చిన్నారులను నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధతో వైద్యం అందించాలని ఆదేశించారు. గత ఏడాది ఏప్రిల్-2025 నుంచి మార్చి-2026 వరకు జిల్లాలో 52 మంది చిన్నారులకు వివిధ ఆరోగ్య సమస్యలపై విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి కొత్త జీవితం ప్రసాదించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో డయేరియా నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు కార్యక్రమాల్లో =దీక్షా బృందాలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సేవలు అందించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో డా. ఎన్. శైలజ, డా. రాజు, డా. పులి విద్య, ఖాజా వైద్యులు డా. విజయ్, డా. ప్రవీణ్, హన్మంతు, సీతారాం గౌడ్, సుభాష్ చంద్రబోస్‌తో పాటు జిల్లాలోని RBSK వైద్యులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.




# ప్రధానోపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారిని విజయకుమారి కి వినతి**

మహబూబ్ నగర్, 18జూన్, (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ , మహబూబ్‌నగర్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పెరిగిన విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు మరియు నోట్ పుస్తకాల సరఫరా, శానిటరీ వర్కర్ల వేతనాలు, రిటైర్డ్ సబ్జెక్ట్ టీచర్ల స్థానాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు, స్కూల్ కాంప్లెక్స్‌లలో కంప్యూటర్ ఇన్‌ఫ్రక్చర్ల నియామకం, జూనియర్ అసిస్టెంట్ల కొరత, ఎస్ ఆర్ అప్‌డేట్ సమస్యలు, మధ్యాహ్న భోజన పథకానికి పెరిగిన ధరల ప్రకారం బడ్జెట్ పెంపు వంటి అంశాలను ప్రస్తావిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్, గౌరవాధ్యక్షుడు డాక్టర్ బాలు యాదవ్ బైకాని, ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, ప్రధానోపాధ్యాయులు రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

